**విశ్వామిత్రుడులాంటి వాడు పెళ్లిచేసుకున్నాడంటే ఆ అమ్మాయి మేనకలాంటిదా?**

**గోవిందరాజు శారద కథ**

# విశ్వామిత్రుడు

చాలా ఆశ్చర్యం కలిగించే విషయం తెలిసింది నాకీరోజు. అది విశ్వామిత్రుడు పెళ్లి చేసుకుంటున్నాడు. అంతేగాక ప్రేమించి పెళ్ళి చేసుకోవడం పొద్దున్నే 'శ్యాన్' ఫోన్ చేసి చెప్పాడు ఈ సంగతి. శుభలేఖ పోస్ట్‌లో వస్తుంది తర్వాత అంటూ.

మేం కాలేజీలో చదువుకొనే రోజుల్లో అప్పుడే కొత్తగా వచ్చి జాయినయ్యాడో పరమబుద్ధిమంతుడు. ముక్కుమీద కోపంతో, సన్నగా వున్నా ఆకర్షణీయంగా వుండే లక్షణం అతని ప్రత్యేకత. క్లాసుకి ఆలస్యంగా వచ్చేవాడు కాదు ఎప్పుడూ, బెల్లు అయ్యేవరకూ వుండేవాడు. లెక్చరర్ల అభిమాన పాత్రుడయ్యాడు వెంటనే. ఆడపిల్లల వంక కన్నెత్తి చేసేవాడుకాదు.

బాగా దగ్గరయిన ఒకళ్ళిద్దరం మేమే అతనికి మాతో చాలా విశ్వాసంగా వుండేవాడు. అందుకనే విశ్వామిత్రుడని 'శ్యాన్' అతనికి పేరు పెట్టాడు అసలు పేరు 'అనంత్'

పీజీలో వుండగానే మా అందరికీ పెళ్ళయ్యింది. అది పూర్తయేసరికి పిల్లలు కూడా మాకు. విశ్వామిత్రుడు మాత్రం పిహెచ్‌డీని వెలగబెడుతూ వుండేవాడు.

శుభలేఖ వచ్చింది. కేవలం వాడు జీవితంలో పెళ్ళిచేసుకోడు అన్న అంచనాతో మాకు ఆశ్చర్యంగా వుందా ఈ విషయం అనిపించింది నాకు. శుభలేఖ కూడా వెరయిటీగా వుంది! పరిణీతతో నా పరిణయానికి మీరందరికీ ఆహ్వానం అనంత్ అని సింపిల్‌గా వుంది.



డిగ్రీ ఫైనలియర్‌లో వుండగా అందంగా వుండే ప్రియంవద, మేనక కన్నా ఎక్కువ ట్రిక్స్ ప్లే చేసినా అనంత్ ఆమె వలలో పడలేదు. విశ్వామిత్రుడా... వీడు మహర్షా కాదు... సన్యాసి అని నిర్ణయించుకొన్నాం మేం.

పెళ్ళికి వెళ్ళాలి తప్పకుండా అనుకున్నాము. ఆనందరావు, శ్యామ్‌ని

కూడగట్టుకొని మరీ వెళ్ళాము. ఎంతైనా పాత మిత్రులం కదా... అసలు వాణ్ణి వలచిన ఆ అపర అప్సరసని చూడాలన్న కుతూహలం మమ్మల్ని వెంటాడింది.

అతనికిపుడు నలభైఏళ్ళు వుండాలే. ఈ వయస్సులో మరి ఆ పిల్ల ఏ సెకండ్ హాండో ఎందుకో సభ్యత అడ్డువొచ్చింది ఆలోచనకి. లేకపోతే బాగా ఆస్తివున్న పిల్లా, కాపోతే రివర్సి పిచ్చి ఉన్న పిల్లయినా అయివుండాలని నిర్ధారించుకొన్నారు.

"ఆ విశ్వామిత్రుడి తపస్సులానే వుంటుంది వాళ్ళ రివర్స్" అనుకొన్నారు.

పెళ్ళంటే... షామియానాలూ, బాజాలు కనీసం పట్టు చీర గరగరలు అంతా ఆర్భాటంగా వుంటుందనుకొన్న మాకు అవి ఏమీలేకపోవడం ఆశ్చర్యం కలిగించింది.

సింపిల్‌గా రిజిష్టర్ మ్యారేజిట. కోలీగ్స్ వాడివాళ్ళు ఓ పదిమంది మే ముగ్గురం.

'ఇంతకీ పెళ్ళి ఎప్పుడో క్లైమాక్స్ వేయించలేదు శుభలేఖలో' అన్నాను పలకరింపులయ్యాక వాడితో.

"దానికో క్లైమాక్స్ ఏముంది మీరందరూ ఒచ్చాక అనుకున్నాను"

మొహం మొహం చూసుకొన్నాం మేం. వాడి మొహంలో మేం చాలా దూరం నుంచి వచ్చినందుకు గుర్తుపెట్టుకొని ఆనందం కనిపిస్తోంది. టిఫిన్లూ, టీలు అయిపోయినాయి.

'ఆవిడ ఏది' అడిగాను చాలా ఉత్కంఠతో.

"పిలుస్తానింక" అని లోపలికి వెళ్ళాడు. క్షణం తర్వాత బిడియపడుతూ తల దించేసుకొని భయంగా నడిచి వస్తోంది పరిణీత. ఆమెకి ధైర్యం ఇస్తున్నట్టు వాడి చేయి ఆమె భుజం చుట్టూ తీసుకొస్తున్నాడు.

మమ్మల్ని ఒరుసగా పరిచయం చేసాడు. తలెత్తి 'నమస్కారం' అంది.

నిర్ఘాంతపోయ్యాం. ఏదో అసహజమైన మొహం ఆమెది అనిపించింది. ఎంత నిగ్రహించుకొని ప్రతి నమస్కారం చేసినా మొహంలో కొంత నిస్పృహాభావం కనిపించింది మాలో. ఎక్కువసేపు ఆమె వుండలేదు అక్కడ. వెళ్ళిపోయింది లోపలికి.

విశ్వామిత్రుడి మొహంలోకి ఈసారి పరీక్షగా చూసాను. మమ్మల్ని మొదట చూసిన భావమే మార్పులేదు. వాడిని జయించినామె వరూధినా మేనకా అన్న మా అంచనాలని తారుమారు చేస్తూ ఆమె 'కురూపి... 'ఈమెక్కడ దొరికింది' అనేయ్యాలనిపించింది. సంస్కారం అడ్డుపడింది మాకు.

రాత్రి సమయం చూసి పనివాడిని మచ్చిక చేసికొని అసలు విషయం లాగాం.

'ఆ పిల్ల అయ్యగారి కాలేజీలో చదువుకొనేది. ఓ నాడు ముగ్గురు రౌడీలు ఆమె ఎదురు తిరిగిందన్న కోపంతో ఏసిడ్ పోసారు మొహం మీద. ఆ పిల్లని కనికరించిన అయ్యగారు దేవుడే నిజంగా" అన్నాడు వాడు.

మా ఆలోచనా పరిధులకి 'లేమి ఏమిటో అప్పటికి అర్థం కాలేదు. విశ్వామిత్రుడు నిజంగా మంచివాడా, త్యాగా అన్నవాటికి జవాబులు దొరకలేదు మాకు.

మేం వెళ్ళిపోతుంటే సెండాఫ్ ఇస్తూ అన్నాడు వాడు. ఆమెని నేను మనస్ఫూర్తిగానే చేసుకొన్నాను. మీ అనుమానాలు నన్ను అడిగివుంటే చెప్పేవాణ్ణి.

మా వెన్నుమీద చరిచినట్టయ్యింది. 'ప్రపంచంలో ప్రతిదీ అందమైనదే అయివుండాలన్న' రూల్ లేదు. అందవికారమైనవీ వుంటాయి. అన్నిటినీ సమంగా ఆదరించగలను అన్న నమ్మకం వాడిది. ఆమె నా భార్య. లోకానికి కురూపిలా కనిపించవచ్చు. నాకు మాత్రం ఏ రూపంలో కనిపిస్తోందో చెప్పనా. అర్థాంగి రూపంలోనే.

వాడికి కోపం వచ్చిందో? బాధనిపించిందో అర్థం కాలేదు.

ఒకటి మాత్రం అనిపించింది. నిజంగా వాడు విశ్వామిత్రుడే... ఋషి.. నిజంగా అవి..




